**International Biodiversity conference 2012 Ninth Day on 9th October 2012 in Hyderabad International Convention Centre**

**హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ లో తొమ్మిదవ రోజు అంతర్జాతీయ జీవవైవిధ్యం సదస్సు**

Biodiversity experts have strongly opposed the idea of a supranational world patent regime arguing that it would kill the local scientific talent and make government-funded res-earch more expensive.

"A universal world patent would not stimulate local inventors as they seldom get to the global markets with their inventions. Public-funded research will become more expensive and badly affect advanced developing countries and least developed ones," point out biodiversity resear-chers from the Norway-based Fridtjof Nansen Institute (FNI).
India is an advanced developing country and supranational world patent system will badly hit not only its mega diversity but also its research activities.

The FNI has been collaborating with the Chennai-based Centre for Biodiversity Policy and Law (CEBPOL). FNI resear-chers Morten Walloe Tvedt, Kristin Rosendal, Regine Andersen and others have come out with research studies, which warn that a universal world patent would be a huge benefit for multinational companies seeking worldwide exclusive monopolies.

As per an FNI fact-sheet, extensive patenting of biological material, genetic resour-ces, biological processes and knowledge would challenge the sovereign right to genetic resources. A world patent describes an exclusive right granted to one individual company or person by one centralised institution, which at once becomes legally binding for all citizens in all the countries subscribing to the system. It is enforceable upon every private person and public institution globally.
Currently, there is not one single coherent world patent system, but rather a number of nation-specific systems tied together by international harmonisation and regional cooperation.

**Experts: gm does not increase productivity**

Genetic Modification (GM) does not increase crop productivity, though it does control particular insects. However, we do not require GM to control pests as we have other alternatives and GM is not a solution to the problem of hunger,

said environmentalists.

Dr V.S. Vijayan, the former chair of the Kerala Biodiversity Board said, “GM creates health hazards. None of the experiments done on animals so far have shown positive signs. All animals developed problems. Their kidneys, livers and other organs were affected and cattle in Gujarat that were fed on Bt cotton had abortions.”
According to environment experts, the cost of GM inputs is also very high. GM cotton seeds cost between Rs1,700 to Rs2,000 whereas native seeds cost only about Rs400. Moreover, farmers using GM seeds have to use pesticides and this increases the cost.

“India should not allow any GM inputs for the next 50 years till we learn about the impact of GM crops,” said Dr Vijayan.
P.V. Satheesh, the national convener of Southern Action on Genetic Engineering (SAGE) said, “The latest GM study on rats showed that the animals developed tumours.”

రూ. 25లక్షల కోట్లు... ప్రపంచవ్యాప్తంగా జీవ వైవిధ్య పరిరక్షణకు ఏటా కావాల్సిన మొత్తం ఇది. ఈ బృహత్ లక్ష్యాన్ని సమర్థంగా నిర్వహించడానికి కూడా భారీ యంత్రాంగం అవసరం కదా! అందుకు ఏటా మరో రూ. లక్షన్నర కోట్లు అదనం. మరి ఇన్ని నిధులు ఎక్కడి నుంచి రావాలి? సదస్సు ప్రతినిధులను ప్రస్తుతం తొలుస్తున్న ప్రశ్న ఇదే! నగరంలోని హైటెక్స్ ప్రాంగణంలో జరుగుతున్న కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్(కాప్)-11 సమావేశాల్లో రెండో రోజు కూడా నిధుల సమీకరణపైనే ప్రధానంగా చర్చలు సాగాయి. సభ్య దేశాలన్నీ తలా ఒక చేయ్యేస్తేనే జీవవైవిధ్య సదస్సు(సీబీడీ) లక్ష్యాలను చేరుకోగలమని నిర్వాహకులు వాదిస్తున్నారు.

ఈ ప్రణాళిక, ప్రణాళికేతర పద్దుల కింద లక్షల కోట్ల నిధుల సమీకరణ వారికి కత్తి మీద సాములా మారింది. దేశాల వారీగా జీవ వైవిధ్య కార్యక్రమాల బడ్జెట్‌ను ఏర్పాటు చేసి, సీబీడీ గుర్తించిన పలు కార్యక్రమాలను అమలు చేయాలని వారు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మంగళవారంనాడు రెండో వర్కింగ్ గ్రూప్ పూర్తిగా ఇదే అంశంపై దృష్టి సారించింది. ఐక్యరాజ్యసమితి గుర్తించిన జీవ వైవిధ్య దశాబ్దం(2011-2020)లో

నిర్దేశించుకున్న లక్ష్యాల కోసం వనరుల సమీకరణపై విస్తృత స్థాయిలో జరుగుతున్న చర్చలు కొలిక్కి రావడం లేదు.

ఎలాగైనా సభ్య దేశాలను దారికి తెచ్చుకోవడానికి చర్చల మధ్యలోనే అప్పటికప్పుడు కాంటాక్ట్ గ్రూప్‌లను ఏర్పాటు చేసి సభ్య దేశాలతో విడివిడిగా సంప్రదింపులు మొదలు పెట్టడం గమనార్హం. షెడ్యూలు సమయం మించిపోయినప్పటికీ రాత్రి వరకూ ఈ చర్చలు కొనసాగాయి. ఎంతకీ ఇవి కొలిక్కి రాకపోవడంతో దీనిపై తుది నిర్ణయం తీసుకోవడానికి సభ్యదేశాలకు సీబీడీ నిర్వాహకులు కొంత గడువునిచ్చారు. ఇతర అంశాలపై దృష్టి సారించి సదస్సు ముగిసేలోపు నిధుల సమీకరణ విషయాన్ని తేల్చేయాలని సీబీడీ నిర్వాహకులు నిర్ణయించారు.

సీబీడీ కార్యక్రమాలకు నిధుల ప్రవాహాన్ని పెంచేందుకు 2008లోనే ఓ వ్యూహాన్ని అవలంభించాలని నిర్వాహకులు నిర్ణయించారు. తర్వాత రెండే ళ్లకు జరిగిన నగోయా సదస్సులో ఇందుకు లక్ష్యాలను నిర్ధేశించుకున్నారు. ఇప్పుడు జరుగుతున్న సమావేశాల్లో దీనిపై మరింత విస్తృత చర్చలకు నడుం కట్టారు. దేశాల వారీగా ప్రత్యేక వ్యూహం ఉండాలని, 2020వరకు జీవ వైవిధ్య దశాబ్దంలో వివిధ ప్రణాళికల అమలుకు అవసరమయ్యే వనరుల సమీకరణకు తగిన కార్యాచరణ జరగాలని సీబీడీ భావిస్తోంది.

అయితే ఇందుకు సంబంధించిన వ్యూహాలపై భారత్ సహా 25దేశాలు తమ అభిప్రాయాలను వెల్లడించాయి. వాటికనుగుణంగా వనరుల సమీకరణ ప్రణాళికలో మార్పులు చేయడానికీ సీబీడీ సిద్ధమైంది. నిజానికి వచ్చే దశాబ్ద కాలంలో సీబీడీ లక్ష్యాలను చేరడానికి అవసరమయ్యే నిధులను తాజాగా భారత్, బ్రిటన్ ప్రభుత్వాలే సంయుక్తంగా అంచనా వేశాయి. ప్రపంచ వ్యాప్తంగా ప్రాంతాలవారీగా నిపుణులతో అధ్యయనం జరిపించి ఓ ప్రాథమిక నివేదికను రూపొందించాయి. దీనిపైనే సభ్య దేశాల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.
అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు కోస్తా తీర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న విద్యుదుత్పత్తి

కర్మాగారాలు, ఓడరేవులతో తీర ప్రాంత జీవ వైవిధ్యానికి తీరని నష్టం కలుగుతోందని, ఈ పరిస్థితిని వెంటనే నివారించకపోతే పర్యావరణ పరంగా తీవ్ర విపరిణామాలు తప్పవని బాంబే నేచురల్ హిస్టరీ హెచ్చరించింది.

పజల ఉమ్మడిసొత్తు అయినా సముద్ర ప్రాంతాలను ప్రభుత్వాలు ప్రైవేట్ కంపెనీలకు దాదాపు ఉచితంగా కట్టబెడుతున్నాయని సంస్థ డైరెక్టర్ అసద్ రెహ్మానీ విమర్శించారు. తీర ప్రాంతం వెంబడి జరుగుతున్న భారీ నిర్మాణాల వల్ల నేల కోతకు గురవుతోందని, మత్స్యకారుల జీవనోపాధికి విఘాతం కలుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధ్వంసంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు, నష్ట నివారణకు సంబంధించి ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేందుకు బాంబే నేచురల్ హిస్టరీ సొసైటీతోపాటు పాండీక్యాన్, కల్పవృక్ష్, తదితర ఏడు స్వచ్ఛంద సంస్థలు ప్రయత్నిస్తున్నాయని అసద్ రెహ్మానీ తెలిపారు.

ఈ ప్రయత్నాల్లో భాగంగా హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా జరుగుతున్న కాప్ -11 సమావేశాల్లోనే కోస్ట్ ఛాలెంజ్ పేరుతో ఒక వెబ్‌సైట్‌ను ప్రారంభించనున్నామని, దేశ కోస్తాతీర ప్రాంతం వెంబడి జరుగుతున్న ఓడరేవులు, విద్యుదుత్పత్తి కర్మాగారాలు, ఇతర నిర్మాణ కార్యక్రమాల వివరాలన్నింటినీ ఇందులో పొందుపరిచామని వివరించారు. వీటివల్ల జరుగుతున్న నష్టాలపై కూడా వెబ్‌సైట్‌లో వివరాలు ఉంటాయని తెలిపారు. కాప్ -11 సమావేశాల్లో బయోడైవర్సిటీ రక్షణకు కట్టుబడి ఉన్నామన్న కేంద్ర మంత్రి జయంతి నటరాజన్ ప్రకటన కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనమని పాండీ క్యాన్ ప్రతినిధి ప్రొబీర్ బెనర్జీ విమర్శించారు. ఒకవైపు తీరప్రాంతంలో విధ్వంసం సృష్టిస్తూ, భారీ నిర్మాణాలు చేపడుతున్న ప్రభుత్వం ఈ క్రమంలో మత్స్యకారులు, తీరాప్రాంత ప్రజలకు తమ గొంతు వినిపించే అవకాశం ఇవ్వడం లేదని ఆయన అన్నారు. అటవీ హక్కుల కోసం చట్టాలు చేసిన కేంద్ర ప్రభుత్వం మత్స్యకారులను మాత్రం విస్మరించిందన్నారు.

మూడు డిమాండ్లు: తీరప్రాంతాల వెంబడి చేపడుతున్న భారీ నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని, వాటి వల్ల పర్యావరణానికి జరుగుతున్న నష్టాన్ని అంచనా వేసి,

పరిహారం తదితర విషయాలకు సంబంధించి స్పష్టమైన చట్టాలు చేయాలని, తీర ప్రాంత పరిరక్షణకు వెంటనే తగిన చర్యలు చేపట్టాలని కల్పవృక్ష్ ప్రతినిధి, ప్రముఖ పర్యావరణ వేత్త అశీష్ కొఠారీ డిమాండ్ చేశారు. తీరప్రాంత నిర్మాణాల వల్ల భవిష్యత్తులో ఏదైనా నష్టం జరిగితే అందుకు బాధ్యులెవరన్నది కూడా మన చట్టాల్లో స్పష్టంగా లేదని ఆయన తెలిపారు. పాండీక్యాన్ ప్రతినిధి ప్రొబీర్ బెనర్జీ మాట్లాడుతూ పైరేట్లతో వస్తున్న ఇబ్బందుల నేపథ్యంలో గత ఏడాది కాలంగా పశ్చిమతీరం వెంబడి అంతర్జాతీయ నౌకల రాకపోకలు 60 శాతం వరకూ పెరిగాయని, దీనివల్ల అక్కడ మత్స్యకారులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ జీవ శాస్త్రవేత్త బి.సి.చౌదరీ, ఆవాజ్ ఫౌండేషన్ ప్రతినిధి సుమేరా అబ్దుల్ అలీ తదితరులు పాల్గొన్నారు.